క్లుప్తంగా

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట


స్వామిని దర్శించుకుంటున్న కలెక్టర్ అరుణ్‌బాబు

గోరంట్ల: కె. రాగిమాకులపల్లిలో దేవదాయ శాఖ నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయంలో గురువారం స్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, దేవదాయ శాఖ మాజీ కమిషనర్ హరిజవహర్‌లాల్ స్వామిని దర్శించుకుని పూజలు చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అక్బర్‌బాషా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పేట వేంకటరమణుడికి సువర్ణ నయనాలు


పేట వేంకటరమణస్వామికి సువర్ణ నయనాలు అందజేస్తున్న దృశ్యం

హిందూపురం: పట్టణంలోని పేట వేంకటరమణ స్వామిని గురువారం ఉదయం ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. పట్టణానికి చెందిన దాత జీటీ. శ్రీనివాసరెడ్డి స్వామికి సువర్ణ నయనాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్, హనుమంతు, ఆకుల సూరి,వైటిపి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు గోపి, భారతి తదితరులు పాల్గొన్నారు.

సప్పలమ్మ విగ్రహ ఏర్పాటుకు విరాళం

చిలమత్తూరు: మండలంలోని కనిశెట్టిపల్లిలో నూతనంగా నిర్మిస్తోన్న సప్పలమ్మ దేవి ఆలయంలో విగ్రహ ఏర్పాటుకు అదే గ్రామానికి చెందిన సింగిల్‌విండో చైర్మన్ హనుమంతరెడ్డి రూ.35 వేలు విరాళంగా అందజేశారు. గురువారం నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓటర్లుగా నమోదు చేసుకోండి

రొళ్ల: మండల వ్యాప్తంగా ఏడు రెవెన్యూ గ్రామాల పరిధిలో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ భద్రుజమ గురువారం తెలిపారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానుందని, ఆలోపు ఓటరు జాబితాలో కొత్తగా నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఓటరు జాబితాలో పేర్లు మార్పులు, చేర్పులు ఏమైనా ఉంటే సరిచేసుకోవచ్చన్నారు.

పేద కుటుంబానికి చేయూత


పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రొద్దం: రెడ్డిపల్లికి చెందిన నిరుపేద కుటుంబానికి వైఎస్సార్‌సీపీ నాయకులు చేయూతనిచ్చారు. వివరాలు.. రెడ్డిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన కదిరప్ప ఇంటిపై కప్పు కూలిపోవడంతో ఇబ్బందులు పడుతున్నాడు. కాలనీ యువకులు సమస్యను వైఎస్సార్ సీపీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన నాయకులు ఇంటి పైకప్పు వేసుకోవడానికి గురువారం రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. సాయం అందించిన వారిలో విజయభాస్కర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, గంగాధర్, చెన్నకేశవరెడ్డి, హరి, జి.అశోక్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరు ఆదుకున్నారు. నాయకులకు నరసింహులు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి నారాయణ స్వామి

మడకశిర: మడకశిరలోని (డీహెచ్‌పీఎస్) దళిత హక్కుల పరిరక్షణ సమితి 2024 సంవత్సర క్యాలెండర్లను బెంగళూరులోని తన స్వగృహంలో కేంద్ర సామాజిక న్యాయశాఖ సహాయ మంత్రి నారాయణస్వామి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ అధ్యక్షుడు హనుమంతు, రీడ్ సంస్థ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, నాయకులు లింగమయ్య, సుబ్రహ్మణ్యం, నటరాజ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి

- మడకశిర వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప


పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడుతున్న సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిర: వచ్చే ఎన్నికల్లో మడకశిరలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలని పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మడకశిర మున్సిపాలిటీ, మడకశిర రూరల్ మండలానికి సంబంధించిన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశానికి పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప అధ్యక్షత వహించారు. రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నాయని తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికలు పార్టీకి కీలకమని తెలిపారు. మరోసారి వైఎస్ జగన్ సీఎం కావాలంటే ఈ ఎన్నికల్లో పార్టీని గెలిపించడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. గ్రామస్థాయిలో ముమ్మరంగా పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని కోరారు. గ్రామ పంచాయతీల వారీగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించ డానికి నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలే తమ పార్టీ ఎన్నికల ప్రచారంలో ప్రధానమని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. పేదలకు మరింత మంచి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ప్రజలను కోరారు.

వైఎస్ జగన్ సీఎం కావడం తథ్యం..

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. నాయకులు,కార్యకర్తలు ఈఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేయాలని కోరారు. సమావేశంలో పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, జెడ్పీటీసీ సరోజమ్మ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగేగౌడ్, కార్పొరేషన్ల డైరెక్టర్లు శాలిని, నాగరాజగౌడ్, నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

గుడిబండ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని మడకశిర వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. గురువారం కొంకల్లు గ్రామంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఆయన మాట్లాడేతూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు కలసికట్టుగా పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జీబీ శివకుమార్, సర్పంచులు అశ్వర్థ్, జగదాంబ క్రిష్టప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు పాండు, పెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులు ప్రారంభం


పైప్‌లను బిగిస్తున్న దృశ్యం

పెనుకొండ: పట్టణంలో రూ.1.10 కోట్లతో తాగునీటి పైప్‌లైనపనులను నగర పంచాయతీ చేపట్టింది. ఎంపీడీఓ కార్యాలయం నుంచి షీఫారం వరకు పైప్‌లైన్ వేసి పట్టణంలోని పలు ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేయడానికి కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూఖ్‌ఖాన్ పాలక వర్గ సభ్యులు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో పనులు ప్రారంభమయ్యాయి. 15వ ఆర్థిక నిధులతో పాటు నగర పంచాయతీ నిధులతో పనులు చేపడుతున్నారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం ఏరియా, వజ్రాలపేట, ఆల్విన్ కాలనీ, న్యూ కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, నారాయణమ్మ కాలనీ, నాగుల కట్ట వీధి తదితర ప్రాంతాలకు తగిన విధంగా నీటి సరఫరా చేయడానికి ఈ పైప్‌లైన్ దోహదం చేయనుంది. రానున్న వేసవి నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడరాదన్న ఉద్దేశంతో నగర పంచాయితీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయమై కమిషనర్ మట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేసి నీటిని సరఫరా చేస్తామన్నారు.

ఆకట్టుకున్న విజ్ఞాన సదస్సు


గ్రామ నమూనాను చూపిస్తున్న విద్యార్థినులు

పావగడ: విద్యార్థులు రూపొందించిన విజ్ఞాన నమూనాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. తాలూకా లోని అరసికెరె గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 37 వ జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా గురువారం మినీ విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేశారు. 8,9,10 తరగతుల విద్యార్థులు 86 మంది రాకెట్, డీసీ మోటార్, ఏసీ మోటార్, డైనమో, డ్రిల్లింగ్ మెషిన్, సోలార్ ప్యానల్, నీరు, గాలి రాకెట్, పరిసర పరిశుభ్రత, బోయింగ్ బోట్, ట్రక్, వ్యాక్యూమ్ క్లీనర్ తదితర అనేక నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోవిందప్ప, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుడు రేణుకారాజ్, డీఎంసీ అధ్యక్షుడు గురురాజ్, గ్రామ పెద్ద దొడ్డన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ డే..

లేపాక్షి: మండలంలోని మైదుగోళం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం సైన్స్ డే నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా సైన్స్ ఆవశ్యకతను ఉపాధ్యాయులు వివరించారు. పరిశోధనపై మక్కువ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు క్షీరలింగేశ్వర, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రామచంద్ర, మురళీ, సతీష్, సత్యవతి, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


మున్సిపల్ కమిషనర్‌తో సమావేశమైన వైఎస్సార్‌సీపీ నాయకులు

మడకశిర: పట్టణంలోని సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పుట్టకామప్ప ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ రంగస్వామికి గురువారం వినతి పత్రం అందించారు. పట్టణంలో నడిరోడ్డుపైనే విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయని, అవి ప్రజలకు ప్రమాదకరంగా మారాయని, వెంటనే వీటిని తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని వినతిపత్రంలో కోరారు. వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు బలరామ్, లక్ష్మయ్య తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

ఘనంగా వినాయకుడి విగ్రహ ప్రతిష్ట


గవి రంగనాథస్వామి ఆలయంలో పూజలు చేయిస్తున్న నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి

హిందూపురం: మండల పరిధిలోని చలివెందల గ్రామంలో లక్ష్మీ గవి రంగనాథ స్వామి ఆలయం కొండ కింద వినాయకుడి విగ్రహం ప్రతిష్ట ఘనంగా జరిగింది. గురువారం రంగనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి కొండ ప్రారంభంలో వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి ప్రత్యేక పూజలు చేయించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉపేంద్ర రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మహేంద్రనాథ్ రెడ్డి, నాయకులు రవీంద్రారెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, అజయ్ వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా భద్రకాళీ విగ్రహ ప్రతిష్ట


అలంకరణలో భద్రకాళీ దేవత


ఆలయం ముందు హోమం చేస్తున్న దృశ్యం

లేపాక్షి: మండలంలోని కల్లూరు గ్రామంలో వెలసిన వీరభద్రస్వామి దేవాలయంలో గురువారం ఉదయం భద్రకాళీ విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్ఠించారు. భద్రకాళీ సమేత వీరభద్రస్వామి రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహా కుంభాభిషేకం, అలంకారం, మహామంగళారతి, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కల్లూరు ఆదినారాయణరావు (రాజు), ప్రభాకర్‌రావు, రాఘవేంద్రరావు, హనుమంతరావు, కరణం మల్లికార్జునరావు, గ్రామ పెద్దలు శ్రీనివాసమూర్తి, ప్రకాష్, నంజుండరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

హిందూపురం: పట్టణంలోని 11వ వార్డు మోడల్ కాలనీలో కౌన్సిలర్ అంజలి అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు ఇళ్లు, ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, అందరికీ ఆరోగ్యం అందించాలని ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన తదితర అనేక పథకాల ద్వారా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజారెడ్డి, జిల్లా కన్వీనర్ శ్రీరాములు, నాయకులు నగేష్, వివిధ శాఖల అధికారులు డాలేశ్వర్, మణిరాజ్, నాగేంద్ర, శివ జ్యోతి, హరి, నర్మదా, వరలక్ష్మి, సాధిక, అలివేలు, నాగలక్ష్మి, జనార్దన్, లోకేష్, శిల్ప, వరలక్ష్మి పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

చిలమత్తూరు: మండల కేంద్రం శివారులో పేకాట ఆడుతున్న 9 మందిని గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.10,310 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ గంగాధర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, కాంగ్రెస్ మద్దతుదారులు

పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీలోని 3వ వార్డుకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నేత వెంకటేశులు ఆధ్వర్యంలో వెంకటరెడ్డిపల్లికి చెందిన యశోదమ్మ, లలిత్, కృష్ణ, హరి, గంగాధర్, జుబేర్, దేశ్‌ముఖ్‌బాషా తదితరులు టీడీపీ, కాంగ్రెస్‌ను వీడీ వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం రాత్రి వీరికి వైఎస్సార్‌సీపీ నేత చరణ్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఫ్రెషర్స్ డే సందడి

హిందూపురం టౌన్: స్థానిక ఎస్‌డీజీఎస్ ఎంబీఏ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే సందడి నెలకొంది. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన శాలిని, ఫరియా ఖాన్, గాయత్రి, హేమలత, నందిని, అంజలి, నవీన్ కుమార్, చంద్రశేఖర్‌కు బహుమతులు అందజేశారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్‌డీజీఎస్ కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ బైసాని రామ్ ప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జేఎస్‌ఎస్ ప్రసాద్, హెచ్‌ఓడి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఆఫీస్ సబ్‌ఆర్డినేట్‌కు వీడ్కోలు

హిందూపురం: మున్సిపల్ ఆఫీసులో ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌గా పని చేస్తున్న నంజప్ప గురువారం ఉద్యోగ విరమణ చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు నంజప్పను సన్మానించి, వీడ్కోలు పలికారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

లేపాక్షి: మండలంలోని చోళసముద్రం పంచాయతీలో శుక్రవారం ఉదయం 10 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండల కన్వీనర్ నారాయణస్వామి గురువారం తెలిపారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపిక హాజరవుతారని పేర్కొన్నారు.

ఉన్నత చదువుతోనే బంగారు భవిష్యత్

రొళ్ల: ఉన్నత విద్యతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని, తల్లిదండ్రులు పిల్లలను కూడా ప్రోత్సహించాలని ఆర్డీటీ ఏటీఎల్ ఓబులేసు పేర్కొన్నారు. గురువారం రొళ్లలోని రత్నగిరి ప్రధాన రోడ్డు పక్కనున్న బీఆర్ అంబేడ్కర్ కమ్యూనిటీ భవనం ఆవరణలో రొళ్ల, అగళి మండలాల్లో వివిధ గ్రామాలకు చెందిన తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. నిరుపేదలను గుర్తించి ఆర్డీటీ అన్ని విధాలుగా సహాయ సహకారం అందిస్తోందని ఏటీఎల్ తెలిపారు.

నేడు వైద్య శిబిరం

గుడిబండ: ముతుకూరు సచివాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ జగదాంబ క్రిష్టప్ప తెలిపారు.

చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు


గోరంట్ల మూడో వార్డులో చరణ్‌రెడ్డికి హారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు

గోరంట్ల: ఎన్నికల్లో చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ నేత చరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గోరంట్ల మేజర్ పంచాయతీలోని మూడో వార్డు లో సర్పంచ్ సరోజబాయి నేతృత్వంలో పార్టీ శ్రేణులతో కలసి చరణ్‌రెడ్డి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలసి ప్రతి ఇంటికీ వెళ్లి పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. పేదలకు మరింత మంచి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ప్రజలను కోరారు. 2014 ఎన్నికల తరహాలోనే చంద్రబాబు మోసపూరిత హామీలతో ఎన్నికలకు వస్తున్నారని, ఆయన మాయమాటలను ప్రజలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. జెడ్పీటీసీ పాలేజయరాంనాయక్, పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, టౌన్ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ భాషా, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫకృద్దీన్ సాహెబ్, ఏడీసీసీ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ మాజీ సభ్యులు గంపల వెంకటరమణారెడ్డి, గోరంట్ల ఉప సర్పంచ్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

- మడకశిర రిటర్నింగ్ అధికారి గౌరీశంకర్‌రావు


మాట్లాడుతున్న గౌరీశంకర్‌రావు

మడకశిర: నియోజకవర్గంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్‌రావు కోరారు. ఆయన గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఈసమావేశంలో ఆయా పార్టీల నాయకులకు ఎన్నికల నిబంధనలను వివరించారు. ఎన్నికల కోడ్ అమలుపై వివరాలు అందించారు. రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే వస్తుందని తెలిపారు. నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని కోరారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీలు కూడా సహకారం అందించాలని కోరారు. ఎన్నికల కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అర్హులను ఓటరుగా చేర్పినట్లు తెలిపారు. అర్హులు ఓటరుగా చేరవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు ఇబ్బందులు, అవకతవకలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, టీడీపీ అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, సీపీఐ నాయకురాలు పవిత్ర, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

అధ్యయనానికి కమిటీ ఏర్పాటు


మాట్లాడుతున్న డా. శ్రీనివాస్

పావగడ: మహిళల మృతి ఘటనపై అధ్యయనానికి ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర యోజనా డైరెక్టర్ డా. శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ముగ్గురు మహిళలు మృతిచెందిన విషయం విదితమే. గురువారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి పరిశీలించారు. వైద్యులు, రోగులు, స్టాఫ్ నర్సులు చర్చించారు. ఆస్పత్రి సిబ్బంది రోగులతో సౌజన్యంతో మెలగాలని, ఔషధాలు రోగులకు సక్రమంగా అందించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను జిల్లా ఆస్పత్రికి తరలించాలన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త మృతి

గోరంట్ల: కమ్మవారిపల్లి 1వ అంగన్‌వాడీ కార్యకర్త శారదమ్మ(55) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. స్త్రీశిసంక్షేమశాఖ అధికారులు, అంగన్‌వాడీ వర్కర్లు కమ్మవారిపల్లి కి చేరుకుని శారదమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలికి భర్త మధుసూదనరెడ్డి, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సరిహద్దులో వాహనాల తనిఖీ

అగళి: మండలంలోని పీ బ్యాడగేర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద గురువారం సాయంత్రం ఎస్‌ఐ వీరేష్ వాహనాల తనిఖీ చేశారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేశామన్నారు.

ఈఓఆర్డీకి సన్మానం

సోమందేపల్లి: ఉద్యోగ విరమణ చేసిన ఈఓఆర్డీ నాగరాజురావుకు గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. డీఎల్పీఓ శివ నారాయణరెడ్డి, డీఎల్‌డీఓ శివారెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తుంగోడులో వైద్య శిబిరం

సోమందేపల్లి: తుంగోడు గ్రామంలో పెనుకొండకు చెందిన బాబా ఫకృద్దీన్ సీస్తానీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దర్గా పీఠాదిపతి కుమారుడు నాజర్ హుసేనీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 85 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ నారాయణరెడ్డి, వైద్యులు తౌహీర, బాబా, జాగీర్దర్ జిక్రియ హుసేనీ, నాయకులు ప్రతాప్‌రెడ్డి, సూరి, రసూల్, సైదు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జాలిచెట్ల వేలం

రొద్దం: తురకలాపట్నం చెరువులోని ఎండిపోయిన జాలి చెట్లను గురువారం గ్రామ సచివాలయం వద్ద అధికారులు వేలం పాట నిర్వహించారు. దాల్‌రెడ్డి అనే వ్యక్తి రూ 3.51 లక్షలకు వేలం దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి లలిత తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.లక్ష్మీదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నాయకుల ధర్నా

మడకశిర: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం ధర్నా చేశారు. సమస్యలను పరిష్కరించాలని డీటీ బాలాంజనేయులుకు వినతిపత్రం అందించారు. ఏపీటీఎఫ్ నాయకులు లతారామక్రిష్ణ, యంజారప్ప, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

సోమందేపల్లి: మండల కేంద్రంలోని బీరప్ప ఆలయం వద్ద శుక్రవారం వైఎస్సార్ సీపీ శ్రేణులతో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ సమావేశం కానున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహ మూర్తి ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

నేడు ఎన్నికల ప్రచారం

మడకశిరరూరల్: మండలంలోని ఆర్ అనంతపురం, గౌడనహళ్లి పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.ఈ ప్రచారంలో మడకశిర సమన్వయకర్త ఈర లక్కప్ప, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తారన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు


హనుమంతును సన్మానిస్తున్న దృశ్యం

అమరాపురం: ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని ఎంఈఓ - 1 రాగవయ్య, ఎంపీపీ ఈరన్న పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో మద్దనకుంట పాఠశాల ప్రదానోపాధ్యాయుడు హనుమంతు ఉద్యోగ విరమణ సభ నిర్వహించారు. ఎంఈఓ రాఘవయ్య, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, ఎంపీటీసీ హనుమంతరాయ, సర్పంచ్ గోవిందరాయ మాట్లాడుతూ మద్దనకుంట ప్రాథమిక పాఠశాలలో హనుమంతు ప్రధానోపాధ్యాయుడిగా విద్యాభివృద్ధికి సేవలు చేశారని గుర్తు చేశారు. అనంతరం హనుమంతు, సరోజమ్మకు సన్మానం చేశారు.